క్లుప్తంగా

చేతివృత్తిదారుల క్యాలెండర్ ఆవిష్కరణ



చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ , ప్రసాదరావు తదితరులు

ఏలూరు (టూటౌన్): చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ ఏలూరు జిల్లా 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసారు. సంస్కృతీసంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సంక్రాంతి పండుగ మూడు రోజులను ప్రజలందరూ తమ కుటుంబ సభ్యులతో ఆనందోత్సవాల మధ్య జరుపుకోవటం సంతోష దాయకమన్నారు. చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ ఏలూరు జిల్లా కన్వీనర్ పిచ్చుక ఆదిశేషు మాట్లాడుతూ జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించి చేతివృత్తిదారులను ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రపంచీకరణ ప్రభావం వల్ల చేతివృత్తులు అంతరించిపోతున్నాయని, వృత్తిదారులు ఉపాధి కోల్పోయి వీధిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, బీసీ సంక్షేమ సంఘం నాయకులు లక్కోజు గోపి, ఏపీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ఆర్ విఠల్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి పి.యేసురాజు, జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ బీఎస్‌వీ లక్ష్మీనారాయణ, నాయకులు బాలిన రాంబాబు, పువ్వుల ఆంజనేయులు, టింటు సూర్యనారాయణ పాల్గొన్నారు.

అచ్చమ్మ పేరంటాలమ్మ ఉత్సవాల వాల్ పోస్టర్ విడుదల

పెదవేగి : అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవాలను విజయవంతం చేసేందుకు ప్రభుత్వం తరపున అన్ని విధాల సహాయసహకారాలను అందిస్తా మని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి అన్నారు. కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా, సంతాన లక్ష్మిగా, అమ్మలను కన్న పెద్దమ్మగా పేరుపొందిన గాలాయగూడెం గ్రామదేవత అచ్చమ్మ పేరంటాలమ్మ ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ నిర్ణయించిందని తెలిపారు. ఉత్సవాల ప్రారంభోత్సవానికి రావాలని గాలాయగూడెం అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవకమిటీ సభ్యులు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరిని మంగళవారం కొండలరావుపాలెం పార్టీ కార్యాలయంలో కలిసి ఆహ్వానించారు. అనంతరం అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవాల వాల్ పోస్టర్లను ఆలయ కమిటీ సభ్యులు మణికంఠ కనస్ట్రక్షన్ అధినేత గంటా కోటేశ్వరరావు, పెద్దిశెట్టి నాని, గంట సుబ్బారావు, పెద్ది శెట్టి బసవయ్య. సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షుడు తోట అచ్చయ్యతో పాటు పలువురు ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి విడుదల చేశా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి మాట్లాడుతూ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవాలను పూర్తిస్థాయి విజయవంతం చేసేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గాలాయగూడెం అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవ కమిటీ సభ్యులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

అభయాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

పెదపాడు: అప్పనవీడులోని అభయాంజనేయ స్వామి ఆలయంలో స్వామి వారి జన్మ నక్షత్రం సందర్భంగా స్వామికి పంచామృతాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచామృతాలను విశాఖపట్టణానికి చెందిన విష్ణువర్ధన్ వరహాలక్ష్మి దంపతులు అందించారు. మంగళవారం స్వామి సన్నిధిలో దాతల సాయంతో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరద సునీత, నెర్సు భూషణం, ఈడ కూచిపూడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా సంక్రాంతి వేడుకలు



ఏలూరు కొత్త బస్టాండ్‌లో బస్ కోసం వేచి ఉన్న ప్రయాణికులు



చాటపర్రులో ముగ్గులు పరిశీలిస్తున్న నాయకులు



గాలి పటాల పోటీలో విజేతలకు బహుమతులు అందజేసిన అతిథులు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): సంక్రాంతి పండుగను ప్రజలు సంతోషంగా ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ప్రతి ఇంటా బంధుమిత్రులతో సందడి వాతావరణం నెలకొంది. సోమవారం సంక్రాంతి, మంగళవారం కనుమ పండుగ సందర్భంగా పెద్దలను గుర్తు చేసుకుంటూ పూజలు నిర్వహించారు. సంప్రదాయ వస్త్రధారణతో పూజలు నిర్వహించారు. ఇళ్ల ముందు రంగవల్లులు వేయడానికి మహిళలు, యువతులు పోటీ పడ్డారు. కొందరు పిండి వంటలు చేసి కొత్త అల్లుళ్లకు వడ్డించారు.యువకులు, చిన్నారులు ఉత్సాహంగా గాలిపటాలు ఎగుర వేశారు. పండుగలు ముగియడంతో కొందరు తమ ఊర్లకు తిరుగు ప్రయాణమవడంతో బస్టాండుల్లో ప్రయాణికుల రద్దీ నెలకొంది.

ఆకట్టుకున్న గాలి పటాల పోటీ

స్థానిక జ్యూట్ మిల్లు వద్ద ధర్మభేరి ప్రాంగణంలో వ్యాపారవేత్త నారా శేషు ఆధ్వర్యంలో నిర్వహిన్న సంక్రాంతి సంబరాల్లో భాగంగా నిర్వహించిన గాలి పటాల పోటీ అందరినీ ఆకట్టుకుంది. ఈ పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ పోటీల్లో సుమారు 100 మంది యువతీ యువకులు పాల్గొనగా వారిలో మొదటి బహుమతి సాధించిన వారికి రూ. 3వేలు, ద్వితీయ బహుమతిగా రూ. 2 వేలు, తృతీయ బహుమతిగా రూ.1000 అందజేశారు. ప్రోత్సాహక బహుమతిగా మరో విజేతకు రూ.1000 అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఫాదర్ బాల. నారా శేషు, నగర ప్రముఖులు పాల్గొన్నారు.

మహిళలకు ముగ్గుల పోటీ

ఏలూరు రూరల్: సంక్రాంతి సందర్భంగా వ్యవసాయ, కార్మిక జిల్లా సంఘం ఆధ్వర్యంలో చాటపర్రు గీతా కాలనీలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏలూరు జిల్లా కార్యదర్శి యామిని మాట్లాడుతూ పండుగ సమయంలో యువత చెడు వ్యసనాలకు లోను కాకూడదన్నారు. ఇందుకోసం సంఘం ఆధ్వర్యంలో పోటీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా నిర్వహించిన పరుగు పందెం, లెమెన్, స్పూన్, మ్యూజికల్ చైర్, ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బీకేఎంయూ జిల్లా అధ్యక్షుడు బండి వెంకటేశ్వరరావు తదితరుల చేతుల మీదగా బహుమతులు అందజేసారు. పాట్టీల పెంటయ్య, కె నాగరాజు, కొండేటి బేబీ, ఏ లక్ష్మి, ఇందిరా, పి సూర్యారావు ఉన్నారు.



కోమదవోలు బరిలో తలపడుతున్న పందెం కోళ్లు



కాట్లంపూడిలో గ్యాలరీపై కూర్చొని కోడి పందేలు చూస్తున్న ప్రేక్షకుల



చొదిమెళ్లలో పందెం కోళ్లతో యువకులు

సాంప్రదాయ రీతిలో కోడి పందేలు

ఏలూరు రూరల్: సంక్రాంతి పండుగ పురస్కరించుకుని ఆది, సోమ, మంగళవారం ఏలూరు, రూరల్ మండల గ్రామాల్లో సంప్రదాయబద్ధంగా కోడి పందేలు నిర్వహించారు. చొదిమెళ్ల, కొమడవోలు, తంగెళ్లమూడి, పోణంగి, కాట్లంపూడి శ్రీపర్రుతో పాటు గుడివాకలంక, పైడిచింతపాడులో కోడి పందేలు నిర్వహించారు. నిర్వాహకులు టెంట్లు వేసి, ఫ్లడ్‌లైట్లు ఏర్పాటు చేసి బరులు సిద్ధం చేసి పందేలు చేపట్టారు. ఏలూరు నగరంతో పాటు చుట్టు పక్కల గ్రామాల్లోని వారు తరలివచ్చారు. ప్రేక్షకులు పందేలు తిలకించేందుకు గ్యాలరీ నిర్మించారు.స్థానిక నాయకుడు నరహరిశెట్టి రాధాకృష్ణ భారీ కటౌట్లు ఏర్పాటు చేసారు. తంగెళ్లమూడి బీడీ కాలనీ చెరువుగట్టు పరిసరాల్లో, కొమడవోలులో భారీగా పందేలు సాగాయి.



కోడిపందేల బరుల వద్ద బారులు తీరిన కారులు



చొదిమెళ్లలో కోడి పందేల బరి వద్ద కోలాహలం



కోడికి సపర్యలు చేస్తున్న దృశ్యం

సూర్యప్రకాశరావు మృతికి సంతాపం

ఏలూరు (టూటౌన్) : సీపీఎం ఏలూరు పట్టణ పూర్వపు కార్యదర్శి, సీనియర్ నాయకులు, కార్మిక నేత పల్నాటి సూర్యప్రకాశరావు (87) మృతికి సీపీఎం, సీఐటీయూ, పలు కార్మిక, ప్రజా సంఘాల నాయకులు సంతాపం తెలియజేసారు. సూర్యప్రకాశరావు సోమవారం తెల్లవారు జామున గుండెపోటుతో మరణించారు. సోమవారం సాయంత్రం పడమర వీధిలోని ఆయన నివాసం నుంచి వెంకన్న చెరువు శ్మశాన వాటిక వరకు అంతిమ యాత్ర నిర్వహించి అంత్యక్రియలను నిర్వహించారు. దీనికి సంబంధించి మంగళవారం సీపీఎం నగర కార్యదర్శి పి.కిషోర్ అధ్యక్షతన సంతాప సభను మంగళవారం నిర్వహించారు. ఈ సభలో సీపీఎం జిల్లా నాయకులు బి.సోమయ్య, గుడిపాటి నరసింహారావు, పశ్చిమగోదావరి జిల్లా సీఐటీయూ జిల్లా కార్యదర్శి కె.రాజారామ్మోహన్ రాయ్, పల్నాటి కుమార్ మాట్లాడారు. సూర్యప్రకాశరావు ఒక సాధారణరైస్ మిల్లు కార్మికునిగా జీవితం ప్రారంభించారన్నారు. తోటి కార్మికుల హక్కుల కోసం సీఐటీయూ సంఘాన్ని స్థాపించి పోరాడారని గుర్తు చేశారు. సూర్యప్రకాశరావుకి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారన్నారు. ఈ సంతాప సభలో పెద్ద సంఖ్యలో సీపీఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్ల ఆధునికీకరణపై హర్షం

దెందులూరు: నియోజవర్గంలో ప్రజల ప్రయాణ అవసరాలను దృష్టినందుంచుకొని నిధులు మంజూరు చేయించి రోడ్లను ఆధునికీకరించడం అభినందనీయమని పలువురు అన్నారు. రోడ్ల అభివృద్ధికి ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి చర్యలు తీసుకోవడంపై మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రూ.7 కోట్లతో దెందులూరు నుంచి రామసింగవరం పెదపాడు నుంచి గోగుంట వరకు 14 కిలోమీటర్లు సిమెంటు, తారు రోడ్లు నిర్మించారు. దీంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గంటా పద్మశ్రీ, ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

స్నేహమేరా జీవితం.. స్నేహమేరా శాశ్వతం



డాక్టరేట్ పొందిన రంగారావును సన్మానిస్తున్న బాల్యమిత్రులు

గణపవరం: స్నేహమేరా జీవితం, స్నేహమేరా శాశ్వతం అంటూ చెలిమికి చిరునామాగా నిలుస్తూ.. నలభై ఏళ్లుగా వారంతా క్రమం తప్పకుండా ఏడాదికి ఒకరోజు, ఒకే చోట కలుసుకుంటూ వారిమధ్య స్నేహాన్ని మరింత బలోపేతం చేసుకుంటూ, కష్ట సుఖాల్లో ఒకరికొకరు పాలు పంచుకుంటూ అ'పూర్వ' విద్యార్థులు ఆదర్శంగా నిలిచారు. నాలుగున్నర దశాబ్దాల క్రితం 1978–79లో వారంతా ఆకివీడు మండలం చినకాపవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుకున్నారు. అనంతరం వారంతా లక్ష్య సాధనకు వేర్వేరు దారుల్లో ప్రయాణించి ఉద్యోగం, వ్యాపారం వంటి వివిధ రంగాల్లో స్థిరపడ్డారు. వారంతా ఇప్పుడు బాధ్యతలు తీరి విశ్రాంతి తీసుకుంటున్నారు. వారిలో ఉద్యోగాలు చేసిన వారు పదవీ విరమణ చేయగా, మరికొందరు పదవీ విరమణకు దగ్గరగా ఉన్నారు. వ్యాపార రంగంలో స్థిరపడిన వారు తమ వ్యాపారాలను వారసులకు అప్పగించి మనుమలు, మనవరాళ్లతో కబుర్లు చెబుతూ కాలక్షేపం చేస్తున్నారు. ఈ బ్యాచ్ విద్యార్థులు ఒక ప్రత్యేకత కలిగి ఉన్నారు. ఈ బ్యాచ్‌కు చెందిన సుమారు 30 మంది విద్యార్థులు 1985వ సంవత్సరం నుంచి నేటి వరకూ ఏటా ఏదో ఒకచోట కలుసుకుని అలనాటి మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ తమ స్నేహాన్ని బలోపేతం చేసుకుంటూ వస్తున్నారు. ఈ ఏడాది వారంతా నిడమర్రు మండలం మందలపర్రులో సంక్రాంతి రోజున ఒక స్నేహితుని ఇంటి వద్ద కలిసారు. వారంతా తమ పాఠశాలలో చదువుకున్న రోజుల నాటి మధుర స్మృతులను గుర్తు చేసుకుని ఆనందంగా గడిపారు. తమ బ్యాచ్‌లో లెక్చరర్‌గా పనిచేస్తూ డాక్టరేట్ పొందిన కమ్మిల రంగారావును దుశ్శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కట్రెడ్డి రామకృష్ణ, రంగారావు, పెరుమాళ్లు, దెందుకూరి వెంకట్రాజు, మేడవరపు నాగేశ్వరరావు, మల్లారెడ్డి రవి, వానపల్లి వెంకటేశ్వరరావు, అడ్డాల బాబ్జిరాజు, బుజ్జిరాజు పాల్గొన్నారు.

రంగవల్లుల పోటీ



బహుమతులు అందుకున్న విజేతలు

ఉంగుటూరు: బాదంపూడి గ్రామ మహిళలకు రామాలయం వద్ద గణేష్ యూత్ ఆధ్వర్యంలో రంగవల్లుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రథమ బహుమతి పాంగ్రాకి భూలక్ష్మి, ద్వితీయ బహుమతి కడగళ్ల భవానీ, తృతీయ గాజుల దేవికి రేగాని రామకృష్ణ, కోరాడ ప్రతాప్, బూర్ల నాగు, దుర్గాశి పండు చేతులమీదుగా బహుమతులు అందజేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉప్పాకపాడులో మహిళలకు రంగవల్లుల పోటీ నిర్వహించారు.

అలరించిన హరికథ, సంగీత, నృత్య ప్రదర్శనలు



సత్యసాయి నామ సంకీర్తన చేస్తున్న సత్యసాయి సేవా సంస్థ భక్తులు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): స్థానిక రామచంద్రరావుపేట వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న స్వామి వారి త్రిసప్తాహ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రతి రోజూ సాయంత్రం నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా అలరిస్తున్నాయి. దీనిలో భాగంగా మంగళవారం సాయంత్రం 5 గంటలకు కపిలేశ్వరపురానికి చెందిన నేమాని నాగలక్ష్మి భాగవతారిణి శ్రీనివాస కల్యాణం అంశంపై హరికథా కాలక్షేపం నిర్వహించారు. రాత్రి 7 గంటలకు శ్రీ సత్యసాయి సేవా సంస్థలకు చెందిన భక్తులు సత్యసాయి నామ సంకీర్తన నిర్వహించారు. రాత్రి 8.15 గంటలకు నగరానికి చెందిన నాట్యాచారిణి ఏ. పార్వతి రామచంద్రన్ శిష్యులు ప్రదర్శించిన కూచిపూడి నృత్యం విశేషంగా ఆకట్టుకున్నాయి. ఉదయం స్వామి వారికి సుప్రభాత సేవ, నిత్యార్చన నిర్వహించి అనంతరం శ్రీ విష్ణు సహస్రనామ పారాయణ చేశారు. ఉదయం 10 గంటలకు స్వామి వారి నిత్య కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి విశేష అలంకరణ చేసి నీరాజన మంత్రపుష్పాలు సమర్పించారు. ఆలయ అర్చకులు కోసూరి సత్యనారాయణాచార్యులు విశేష పూజలు నిర్వహించారు. ట్రస్ట్‌బోర్డు చైర్మన్ తోలేటి శ్రీనివాస్, ట్రస్టీలు భక్తులకు సాకర్యాలు ఏర్పాటు చేశారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి నాగం సన్యాసి రావు కార్యక్రమాలు పర్యవేక్షించారు.



కూచిపూడి నృత్యం ప్రదర్శిస్తున్న పార్వతి రామచంద్రన్ శిష్యులు



హరికథ చెబుతున్న నేమాని నాగలక్ష్మి

అంబేడ్కర్ స్మృతి వనం ఏర్పాటు
అభినందనీయం

దెందులూరు: విజయవాడలో ఈ నెల 19న భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్మృతి వనం ప్రారంభోత్సవానికి ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు గంట ప్రసాదరావు పిలుపునిచ్చారు. బుధవారం ఏలూరు ఎమ్మెల్యే కార్యాలయంలో వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు తేరా ఆనంద్ ఆధ్వర్యంలో ఘంటా ప్రసాద్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలు, మైనార్టీ పేద వర్గాలందరి జీవన ప్రమాణాలు మెరుగయ్యేందుకు, వారి హక్కుల పరిరక్షణకు నిరంతర పోరాటం చేసిన యోధుడు భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ పేరున ప్రభుత్వం స్మృతి వనం ప్రారంభించడం సంతోషదాయకమన్నారు. బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అందరి హృదయాలను దోచుకున్నారన్నారు. జిల్లా అధ్యక్షుడు తేరా ఆనంద్ మాట్లాడుతూ అంబేడ్కర్ సేవలను భావితరాలన్నీ గుర్తుంచుకునేలా 125 అడుగుల భారీ విగ్రహాన్ని కోట్ల రూపాయలు వెచ్చించి విజయవాడలో ప్రతిష్ఠించి, స్మృతి వనం ఏర్పాటు చేసి ఈ నెల 19న ప్రారంభోత్సవం చేయడం ప్రతి ఒక్కరూ గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని దెందులూరు ఏఎంసీ చైర్మన్ అప్పన ప్రసాద్ అన్నారు. ఈకార్యక్రమంలో వైస్ చైర్మన్ కాటిసుధాకర్, జెడ్పీ వైస్ చైర్మన్ పెనుమాల విజయ్ బాబు, జెడ్పీటీసీ నెట్ట లీల నవకాంతం, గంగరాజు, పెదపాడు ఎంపీపీ భత్తుల రత్నకుమారి ఏసు రాజు పాల్గొన్నారు.

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర)	21.00	03
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా ఖమ్మం (ఇంద్ర)	21.00	00
ఏలూరు - బీహెచ్ఈఎల్ (అమరావతి)	22.00	03
ఏలూరు - తిరుపతి(ఇంద్ర)	19.00	30

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్ఈఎల్	21.45	4820	01
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా కే.కోట	19.30	4796	00
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	00
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా ఖమ్మం	21.00	4804	00
ఏలూరు -ఈసీఐఎల్	22.30	4814	03
ద్వారకాతిరుమల -ఏలూరు- బీహెచ్ఈఎల్	22.15	4822	01
ఏలూరు - బీహెచ్ఈఎల్ వయా ఖమ్మం	2.40	98514	00
ఏలూరు -బీహెచ్ఈఎల్	22.15	98510	37
ఏలూరు - విశాఖపట్నం	12.00	4840	రద్దు
ఏలూరు - తిరుపతి	16.00	4830	రద్దు
ఏలూరు - బీహెచ్ఈఎల్	21.50	98501	--